

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 23, మార్చి 2024 | 8 పేజీలు

బహిరంగ సభ సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 27వ తేదిన ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హాజరౌతున్న మేమంతా సిద్ధం బహిరంగ సభా స్థలిని శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తొలి సభ ప్రొద్దుటూరులోనే నిర్వహిస్తుండగా అందుకు తగ్గట్లు ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలు ఎవ్వరికి ఆటంకం లేకుండా చూస్తామని అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటుచేస్తామని, దాదాపు 7నియోజక వర్గాల నుంచి లక్ష మంది ప్రజలు హాజరౌతారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రరెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నివేదికలను ..

ఎప్పటికప్పుడు కమిషన్‌కు పంపాలి

అన్నమయ్యజిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికలు - 2024 కొరకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ నుంచి రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సార్వత్రిక ఎన్నికలు - 2024 పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మరియు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాలలో సిద్ధంగా ఉండాలన్నారు. ఫారం 6, ఎం సి సి, ఈఎస్ఎంఎస్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి తదితర అంశాలకు సంబంధించిన నివేది కలను ప్రతిరోజు సీఈఓ కార్యాల యానికి తగిన సమయంలో చేరవేయాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించిన రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి అందజేయాలని ఈ విషయంలో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించరాదని నోడల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విధుల లో ఉన్న నోడల్ , ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోండి: ఎన్నికల ఫిర్యాదులు మరియు ఇతర వివరాల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరును (1800 425 7090) సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి ఫిర్యాదులు మరియు ఇతర వివరాల కొరకు రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7090 ను జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేశామని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ఫిర్యాదు నైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చు అన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 24ఠ7 పనిచేస్తుందని, ఫిర్యాదుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి అదనంగా పనిచేస్తుందన్నారు.

కోదండరాముని బ్రహ్మోత్సవాలకు ..

పటిష్ట భద్రతా ఏర్పాట్లు

కడప జిల్లా అడిషినల్ ఎస్పీ వెంకటరాముడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22న జరిగే కల్యాణం రోజున ప్రతి ఒక భక్తుడు కల్యాణం తిలకించేందుకు వీలుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని కడప జిల్లా అడిషినల్ ఎస్పీ వెంకటరాముడు అన్నారు. శుక్రవారం రోజున ఆయన కడప డీఎస్పీ షరీఫ్, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు, ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్‌రావుతో ప్రత్యేక సమావేశమై కల్యాణం వద్ద జరిగే క్యూ లైన్లు, వీఐపీ గ్యాలరీ, వీవీఐపీ గ్యాలరీ, ముఖ్యఅతిథుల గ్యాలరీలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజును వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, కల్యాణం రోజున బస్సులు ఎలా వెళ్లాలి అనే ప్రదేశాలను పోలీసు చెక్‌పోస్టులను, పార్కింగ్ స్థలాలను కల్యా ణంకు పోయే రూటును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ కల్యాణం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ప్రతి భక్తుడు రాములోరి కల్యాణాన్ని తిలకించాల న్నారు. కల్యాణం అనంతరం ముత్యాల తలంబ్రాలు ఇచ్చే కౌంటర్లను కూడా ఆయన పరిశీలించడం జరిగింది. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎక్కడ ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ షరీఫ్, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు, ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-సుండుపల్లె : ఎన్నికల విధుల్లో భాగంగా మండల కేంద్రానికి సమీపంలోని భైరవగుట్ట వద్ద సుండుపల్లి ఎస్సై ఎస్‌కెఎం హుస్సేన్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అలాగే సుండుపల్లెలోని బస్టాండ్ సమీపంలో రాయచోటి రోడ్ లో వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా కార్లు ఆపి ఎక్కడ నుండి వస్తున్నారు ఎందుకు వస్తున్నారు అనే వివరాలను రాసుకున్నారు. 50 వేలకు మించి నగదు తీసుకురాకూడదని వాహనదారులకు సూచించారు. అలా ఎవరైనా తరలించాలంటే పోలీసుల దగ్గర అనుమతులు తీసుకోవాలని తెలియపరిచారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనానికి సంబంధించిన పేపర్లు లేనివారికి జరిమానా విధించారు.

ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పర్చండి

"సువిధ" సేవలు భేష్: జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత ఎన్నికల కమీషన్ సూచనలను, నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ.. ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పరచాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఎన్నికల కమీషన్ సూచనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలుపై ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతం చేయాలన్నారు. జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 ఎసెన్సియల్ శాఖలకు చెందిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలతో పాటు.. ఎన్నికల విధులకు (సంబందిత అథారిటీ లేఖతో) హాజరయ్యే మీడియా ప్రతినిధులకు, అనుమతించిన శాఖల ఉద్యోగు లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్న నేపథ్యంలో.. "సువిధ" సేవలపై దృష్టి సారించాలన్నారు. రాజకీయ -5లో

బద్వేల్ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా బొజ్జ రోశన్న?

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొజ్జ రోశన్నను తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించి అధిష్టానం అధికారికం గా నేడో రేపు ప్రకటించే అవకాశం ఉంది. అభ్యర్థి ఎంపిక విషయమై తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడుతో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డిలతో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు సమాచారం. టికెట్ రేసులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొజ్జ రోశన్న, బిజెపి అభ్యర్థిగా పనతల సురేష్ మధ్య కూడా హోరా హోరీగా పోరు నడిచింది. కొద్దిరోజుల క్రితం చంద్రబాబు నాయుడు స్వయంగా బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థి విషయంపై రితిష్ రెడ్డితో చర్చించారు. బొజ్జ రోశన్న వైపు చంద్రబాబు నాయుడు మొగ్గుచూపినట్టు సమాచారం. పార్టీ అంతర్గత సర్వే సామాజిక సమీకరణాలు ఐవిఆర్ సర్వే ఆధారంగా బొజ్జ రోశన్న అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. నేడో రేపు తెలుగుదేశం పార్టీ అధినాయకుడి అధికార ప్రకటన వెలువడుతుందా ఇలాగే మరింత ఉత్కంఠం పెంచుతున్నారా తెలియాల్సి ఉంది.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు : సీఐ

విశాలాంధ్ర - మైదుకూరు : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.పీ. మస్తాన్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన విషయం మీ అందరికీ తెలిసిందే. నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా ఉంటుంది. రాజకీయ పార్టీలు, సామాజిక మాధ్యమాల అడ్మిన్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైనా ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడును. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు రెచ్చగొట్టేలా విమర్శలు చేయడం దీనికి ప్రతి విమర్శలు చేయకూడదు. రెచ్చగొట్టేలా, శాంతిభ ద్రతలకు విఘాతం కలిగించేలా సామాజికి మాధ్యమాల్లో పోస్టు చేసినా వారిపై చర్యలు తీసుకోబడను. గ్రూపుల ఎవరు పోస్టు చేసినా పోస్టు చేసిన వారితోపాటు గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది.

27న మేమంతా సిద్ధం సభకు తరలి రండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 27న మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఇడుపులపాయి వైయస్సార్ ఘాట్ నుండి ఇవాళ అర్పించి పొద్దుటూరులో జరగబోయే సిద్ధం సభకు వైయస్సార్ సిపి ఎస్సీ ఎస్టీ నాయకులంతా కదిలి వచ్చి విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్ పిలుపునిచ్చారు శుక్రవారం ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వారు మీడియాతో మాట్లాడుతూ వారిఇద్దరి ఆధ్వర్యంలో ఈనెల 27 జరగబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహించబోయే బస్సు యాత్ర పొద్దుటూరులో జరగబోయే బస్సు యాత్ర కార్యక్రమాన్ని జిల్లా నలుమూల నుండి విజయవంతం చేకూర్చాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళితులందరూ కూడా పార్టీలకు అతీతంగా పాల్గొని, వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండోసారిగా ముఖ్యమంత్రి చేసుకోవాలని, దళి తుల విద్య వైద్యం వ్యవసాయం రంగాలలో అభివృద్ధి చెందాలంటే, దళితుల అభివృద్ధిలో అన్ని విధాల ముందంజలో ఉండాలంటే దళితులకు పెద్దపీట వేసిన వైసీపీ ఎన్నికల శంఖారావం లో విజయం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి యోబు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షుడు. శివ నాయక్,రాజు, లక్ష్మీనారాయణ,శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన సుగవాసి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మాసాపేటలో విలేకరి రషీద్ తండ్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలి సిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నీటి సంరక్షణ, వనరుల నిర్వహణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నీటి పారిశుధ్యం,నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి, సమన్వయంతో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అందరూ నీటి సంరక్షణ, నీటి వనరుల నిర్వహణ పద్ధతులపై అవగాహన కలిగి వుండాలని జల వనరుల శాఖ విభాగం ఇరిగేషన్ సర్కిల్(కడప) సూప రిండెంట్ ఇంజినీర్ కే.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కే.ఎస్.ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ విభాగం, ఆలమ్ని అసోసియేషన్ విభాగం మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ సెంటర్ వారి సంయుక్త ఆద్వర్యంలో నిర్వహిం చిన "ప్రపంచ జల దినోత్సవం -2024" కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా,వారు మాట్లాడుచూ భూమి మీద సకల జీవకోటీ రాశులకు నీరు ప్రాణదానం అని,నీటి వృదాను అరికట్టాలని, బావి ఎండిపోయే వరకు నీటి విలువ తెలియని మానవునికి భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణ, నీటిని పొదుపు చేయడం వంటి అవశ్యకత ఎంతైనా ఉందని తెలియ జేస్తూ, అనంతరం విద్యార్థు లకు ఎస్సే రైటింగ్, మోడల్ మేకింగ్ , పోస్టర్ ప్రజెంటేషన్ ,ఎలక్యూషన్ వంటి కాంపి టీషన్లను నిర్వహించగా ఇందులో మొదటి, ద్వితీయ,తృతీయ స్థానంలో, ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటోలను, అంద జేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సమన్వయ కర్తలను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్ ,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అమరనాథ్ రెడ్డి , ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ కడప లోకల్ సెంటర్ ఛైర్మెన్ డాక్టర్ వి.ఆదినారాయణ రెడ్డి ,ప్రోగ్రాం సమన్వయకర్తలు ఆచార్య టి. కిరణ్ కుమార్ , కె.నివేదిత , సివిల్ ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వకుంటే ఆందోళన చేపడతాం

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వస్వం కోల్పోయిన ముంపు నిర్వాసితులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ 5సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేటికి అమలుకు నోచుకోలేదని సీపీఐ, ఏఐటీయూసీ, రైతుసంఘం నాయకులు పేర్కొన్నారు. వెంటనే నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.10లక్షల చొప్పున పునరావాసా ప్యాకేజీ అందజేస్తామని మాట ఇచ్చారు. ఇందులో భాగంగా కొన్ని గ్రామాలకు అరకొరగా పంపిణి చేశారు. ప్రాజెక్టులో మొదటి ముంపు గ్రామాలైన 14గ్రామాలకు రూ.3లక్షల 25వేల చొప్పున ఇవ్వాల్సి ఉంది. అదేవిధంగా కొండాపురం సప్లమెంటరీ జాబితాకు టి.అనంతపురం, చిన్నపల్లె, కె.సుగుమంచిపల్లె గ్రామాలకు రూ.10లక్షల చొప్పున అందజేయాల్సి ఉన్నప్పటికి ప్రభుత్వం పరిహారం అందజేయకపోవడంతో నిర్వాసితుల్లో ఆందోళన మొదలైందని వారు పేర్కొన్నారు. ఈ పరిహారం పంపిణీకి సంబంధించి 454కోట్లు అవసరం అని గుర్తించిన అధికారులు 8నెలల క్రితం ఇందుకు తగ్గ జీఓను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని దీంతో నిర్వాసితుల్లో కొంత ఆశలు చిగురించాయి. తదనంతరం ఈ ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో అధికారులు పర్యటించి పరిహారం పంపిణీకి సంబంధించి నిర్వాసితుల నుంచి అక్విడెన్స్‌లపై సంతకాల సేకరణ, ఫోటోలు, రెవెన్యూ స్టాంపుల పైన సంతకాలు, ధృవీకరణ పత్రాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత నెలలో 160కోట్లకు బడ్జెట్ రిలీజ్ అయినట్లు అధికారులు తెలియజేశారని కానీ నేటికి ఏ ఒక్క నిర్వాసితునికి పునరావాసా ప్యాకేజీ అందజేయకుండా ఇవాళ, రేపు అని కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలో పర్యటించేలోపు నిర్వాసితులకు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల అన్ని ప్రజాసంఘాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, కోశాధికారి ప్రభాకర్ రావులు పాల్గొన్నారు.

డబ్బు, మద్యంతో ఓటును అమ్ముకోవద్దు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని ప్రభునగర్ కాలనీ, జింక నగర్, కక్కయ్యనగర్‌లో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విధ్యార్థులు కలిసి మైదుకూరు నియోజకవర్గం 133 పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రజలకు అవగాహణ కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనం ఓటు హక్కును స్వేచ్ఛగా ఓటును ఉపయోగించుకోవాలని, ఓటును డబ్బుకు, మద్యంతో ఓటును అమ్ముకోవద్దని, మన ఓటు ఒక్క విలువను కాపాడుకోవాలని ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని, కొంతమంది డబ్బు, మద్యంతో ఓట్లను కొన్నుక్కొనే విధంగా చేస్తారని అలా ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు అవగాహణ కల్పించారు. ఓటు అనే ఆయుధంతో రాజకీయ నాయకులకు గుణ పాఠంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఓటును హక్కుగా స్వచ్ఛగా వినియోగించుకొనే విధంగా చూసి పోలింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అధ్యాపకులు, బీఎల్‌ఓలు, ప్రభాకర్‌రావు, సచివాలయం బీఎల్‌ఓలు, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జన సమూహంతో వరద ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తేదేపా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అమ్మవారి శాలలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. శుక్రవారం తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అమ్మవారి శాలకు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి అమ్మవారి శాల, ఖాదర్ హుస్సేన్ మసీదు వీధి, పప్పుల బట్టి వీధి మీదుగా శివాలయం వరకు తొలిరోజు ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, ప్రొద్దుటూరు పాలనకు చమరగీతం పాడాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, పర్లపాడు మహేశ్వర్ రెడ్డి, వెలవలి ప్రతాప్‌రెడ్డి, అన్నవరం రామ్మోహన్ రెడ్డి, రామ చంద్రారెడ్డి ప్రచారంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

రేపు హోలీ పండుగ

విశాలాంధ్ర-రాయచోటి: భారతదేశంలోని బంజారా/సుగాలీ సమాజంలో గల పండుగలలో హెూలీని ఒక ముఖ్యమైన పండుగలాగా జరుపుకోవడం విశేషం. ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ అన్నమయ్య జిల్లా విభాగం కూడా ఈ హెూలీ పండుగను ఈ నెల 24న చిత్తూరు రోడ్ రాయచోటి లోని డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఫయాజ్ ఫంక్షన్ హాల్ లో జరుపుటకు నిశ్చయించారు. ఈ పండుగ వేడుక ఏ రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదు కేవలం బంజార కమ్యూనిటీ సంస్కృతి మరియు సాంప్రదాయ కార్యక్రమాలు తెలియచేయుట కు మాత్రమే నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బంజారా జానపద గాయకుడు కళా శ్రీ శ్రీ భిక్షూ నాయక్ హైదరాబాద్ గారు పాల్గొని అందరినీ వారి పాటలతో అలరిస్తారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. కావున మన అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి బంజారా/ సుగాలి సోదర సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిం దిగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామమూర్తి నాయక్, అన్నమయ్య జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అధ్యక్షులు ఆమ్రు నాయక్, ప్రధాన కార్యదర్శి బిల్లు నాయక్, కోశాధికారి నారాయణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్‌నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్ నాయక్, రెడ్డీ నాయక్ లు కోరారు.

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEBTS RECOVERY TRIBUNAL-2
1st Floor, Trivent Complex, Abids, Hyderabad-500001
R.C.No. 515 of 2018
In O.A.No. 1916/2017

Between
State Bank of India, Kadapa Main Branch, 7 Roads, Kadapa, Andhra Pradesh.
...Certificate Holder
AND
1.Sri V.Murali Krishna, S/o Sri Subbarayudu, R/o H.No.101/47, Viswanathampuram, Kadapa, A.P.
Certificate Debtor No.1
2.Sri C.Hari Babu, S/o C.Sheshaiah, R/o H.No.2-281-B-1, Chinna Chowkh, 2/1 to 2-450, Kadapa Mandal, Kadapa, A.P.
Certificate Debtor No.2
(Both are R/o Kadapa)

NOTICE OF DEMAND TO DEFENDANTS/ CERTIFICATE DEBTORS

To,
Take notice that R.C.No 515 of 2018 in O.A No 1916/2017 has been forwarded by the Honourable Presiding Officer. Debts Recovery Tribunal-2, Hyderabad for recovery of an amount of Rs.17,69,250 (Rupees Seventeen Lakhs Sixty Nine Thousand Two Hundred a Fifty Only) plus interest and costs from you. You,the Defendants are hereby required to pay the amount of this notice by way of Demand Draft to be drawn in favour of "Oebts Recovery Tribunal-2, Hyderabad" within 15 days from the date of publication of this notice. In case of default ,steps will be taken under Rule 4 and 5 of the second schedule of Income Tax Act.1961 and section 25 to 29 of Recovery Debts Due to Banks & Financial Institutions Act, 1993.

Date : 22/03/2024

G.BHANU PRAKASH
Recovery Officer-1

భావితరాలకు నీరందించడం మన బాధ్యత

విశాలాంధ్ర-పులివెందుల: భావితరాలకు నీరందించడమ మనందరి బాధ్యతని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్ఎస్ బేగ్ అన్నారు స్థానిక ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో శు క్రవారం "ప్రపంచ నీటి దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, నీరు వృధాను అరికట్టడం వంటి వాటికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. నీటి సంరక్షణలో స్త్రీల పాత్ర చాల కీలకమైనది అని కొన్ని ఉదాహరణలు వివరించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ నివేదితలు గారు నీటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు నీరు సంరక్షణ గురించి క్లుప్తంగా విశదీకరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయం: అప్

విశాలాంధ్ర-వేంపల్లె: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అన్యాయమని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహంతుల్లా పేర్కొన్నారు. వేంపల్లెలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ లోక్ సభ ఎన్నికలలో ఓటమిభయంతోనే సీఎం అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. గతరెండు సంవత్సరాలుగా లేనిఢిల్లీలిక్కర్ స్కాంపేరుతోఆమ్‌ఆద్మీపార్టీ నాయకు లపై బిజెపి అవలంబిస్తున్నతీరు అప్రజాస్వామ్యకంగా ఉన్నారు. ఢిల్లీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే కేంద్రంలోని బీజేపీకి ఓటమిభయంపట్టినట్టు స్పష్టమవుతుంది అన్నారు. దేశప్రజ లు 10 సంవత్సరాలు అవకాశమిస్తే ఏమీచేయలేని అసమర్థ మోదీ ప్రభుత్వం దేశంలోతొలిసారి నాణ్యమైనవిద్య నాణ్యమైనవైద్యం ఉచిత కరెంటు తాగునీరు సాగునీరు ఇచ్చి ప్రజాస్వామ్య గవర్నెన్స్ అమలు చేస్తున్నఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గారిపై పలు సంస్థలను తమజేబు సంస్థలుగామార్చుకొని అరెస్టులు చేసి కక్షసాధింపు చర్యలకు పాలు పాలడం దుర్మార్గమన్నారు దేశంలోని పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు మొత్తం బిజెపిపార్టీలోనే ఉన్నారన్నా రు. అసమర్థ ప్రధాని మోదీని గద్దె దింపేందుకు దేశవ్యాప్తంగా సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

వేగవంతంగా పన్నుల వసూళ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో ఆస్తి, నీటి పన్నుల వసూళ్ల కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ సలహాలు, సూచనల మేరకు ఆర్ఓ గంగిరెడ్డి సారథ్యంలో మున్సిపల్, సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే పన్నుల చెల్లింపుకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు వీలుగా ఆటో ద్వారా మైకు ప్రచారం నిర్వహించారు. అంతేకాకుం డా పలు కూడళ్లు, జనసంచార ప్రాంతాల్లో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. పురపాలిక పరిధిలోని నివాస గృహాలతో పాటు నాపరాయి పరిశ్రమలకు సంబంధించిన పన్నులను వసూలు చేసే ప్రక్రియ వేగవంతమైంది. ఆర్ఓ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వినతిచేశారు. నిర్ణీత గడువులోపు పన్నుల వసూళ్లలో లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వర్తకుల ఓట్ల కోసమే వైసీపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-పులివెందుల: వర్తకుల ఓట్ల కోసమే ఇటీవల పులివెందుల పట్టణంలో వైసీపీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారని పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూగుట్ల మధు సూదన్‌రెడ్డి ఆరోపించారు. పులివెందుల పట్ట ణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ టీడీపీ ప్రభుత్వ హయాంలో వర్తకులకు, బంగా రు అంగళ్ల వ్యాపారు లకు అన్ని విధాలా న్యాయం జరిగిందన్నారు. ఏళ్ల తరబడి వైఎస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ వస్తున్న వర్తకులకు ఒక్కగానొక్క కౌన్సిలర్ పదవి కూడా ఇవ్వలేదన్నారు. మున్సిపల్‌గా అప్‌గ్రేడ్ అయినప్పటి నుంచి ఆర్యవైశ్యులకు కౌన్సిలర్ పదవి ఉండేదన్నారు. కానీ నేడు వారికి కౌన్సిలర్ పదవి ఇవ్వకుడా అన్యాయం చేశార న్నారు. వైఎస్ కుటుంబ సభ్యులకు దశాబ్దాల కాలం పాటు పట్టకట్టినా నేడు వారందరూ దయనీయ స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అటువంటి వర్తకులు, బంగారు అంగళ్ల వ్యాపారులు, వివిధ వ్యాపారుల సేవలను వైఎస్ కుటుంబ సభ్యులు విస్మరించారని ఆయన వాపోయారు. వైసీపీ నాయకులు వర్తకులకు ఏదైనా చిన్నపాటి అన్యాయం జరిగితే పరిష్కరించుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. సుమారు 8ఏళ్లుగా వర్తకులు, వివిధ రకాల వ్యాపారులకు అన్యాయం జరుగుతుం దన్నారు. పులి వెందుల పట్టణంలో రెండు దేవస్థానాలకు సంబం ధించి ఏ ఒక్కరికీ చైర్మన్ పదవి ఇవ్వలేదన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాల లో కనీసం సభ్యత్వం కూడా ఇవ్వలే దన్నారు. అదే టిడిపి హయాంలో వర్తకులకు లేదా వ్యాపారులకు అన్ని విధాలా న్యాయం జరిగిందన్నా రు. పులివెందుల పట్ట ణం అభివృద్ధి పేరిట మూడేళ్ల పాలు వ్యాపారులకు సరిగ్గా జరుగకపోవడంతో తీవ్రంగా నష్టపోయా రన్నారు. వీరి గురించి ఏ ఒక్కరు కూడా పల్లెత్తుమాట కూడా ప్రస్తావించక పోవడం దుర్మార్గమన్నారు. అన్యాయం చేసిన వారు ఇప్పుడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహిం చడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో పేద వ్యాపారుల కు రుణాలు ఇప్పించి ఆదుకున్నా మన్నారు. కావున ఓట్లు దండు పోవడం కోసమే వైసీపీ ఆత్మీయ సమావేశం నిర్వహిం చిందని, ఆర్య వైశ్యులు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. టీడీ పీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

భూ పోరాటం రాజ్యాంగ హక్కు: సీపీఐ

విశాలాంధ్ర - బద్వేలు : భూ పోరాటం రాజ్యాం గ హక్కులో భాగమని రాజ్యాం గం ప్రసాదించినటు వంటి ప్రాథమిక హక్కుల్లో భాగమైన టువంటి జీవించే హక్కును ప్రతిబింబించేది కేవలం నివాస గృహం అని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు వీరశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ ఆధ్వర్యంలో వికలాంగులకు భారత కమ్యూనిస్టు పార్టీ సహకారంతో నిర్మించుకున్న గుడిసెలను కూల్చివేతకు నిరసనగా శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ మాట్లాడు తూ మనిషికి రాజ్యాం గం ప్రసాదించినటువంటి హక్కులను అమలుపరిచే ధైర్యం లేని ప్రభుత్వాధి కారులు ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న గుడిసెలు తొలగించి తమ ప్రతాపాన్ని చూపిస్తున్నా రని ఏదేవా చేశారు. అభాగ్యులైన వికలాంగులు నిర్మించిన గుడిసెలను అధికారులు పోలీసు సిబ్బంది రాజకీయ నాయకుల తో కుమ్మక్కై ఇక్కడ పేదవారు ఉండకూడదని అభాగ్యులు గృహాలు నిర్మించు కోకూడదని నోబుల్ విద్యా సంస్థల అధినేత శంకర్ రెడ్డి తో కలిసి అర్ధరాత్రి దొంగల మాదిరి గుడిసెలు కూల్చివేయడం దారుణమని నోబెల్ విద్యా సంస్థల అధినేత శంకర్ రెడ్డి కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాలు పేదల స్థలాలు ఆక్రమించుకొని విలాసవంతమైన భవనాలు పాఠశాలలునిర్మించుకున్న కన్నెత్తి చూడని అధికారులు పేదల గుడిసెలు కన పడటం సిగ్గుచేటు అన్నారు. నోబెల్ విద్యాసంస్థల అధినేత శంకర్ రెడ్డి ప్రభుత్వ స్థలాల ఆక్రమించుకొని నిర్మించుకున్న విలాసవంతమైన భవనాలు పాఠశాలలపై విచారణ చేయాలన్నారు లేనిపక్షంలో దశల వారి ఆందోళనకు భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమవుతుందన్నారు ఏళ్ల తరబడి నివాసానికి నోచుకోక భూముల పంపిణీకి నోచుకోక ఉన్న అభాగ్యులపై ప్రతాపం చూపితమ పైశాచికత్వాన్ని ప్రదర్శించటం అధికారులకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి బాలు పట్టణ సమితి సభ్యులు పీవీ రమణ డిహెచ్‌పిఎస్ ఇమ్మాన్యుయల్ మునిరత్నం సలోమి బండి అనిల్ వికలాంగులు వారి సంరక్షకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఇంచార్జిల ఆత్మీయ కలయిక బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగింది. కూటమి పొత్తులో భాగంగా మైదుకూరులో టిడిపి విజయం సాధిస్తుందని తెలియజేశారు. ఈ ఆత్మీయ కలయికలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మాచనూరి సుబ్బరాయుడు జిల్లా అధ్యక్షుడు సిసి భూషణ్ రెడ్డి మరియు కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థి మేలుకో ఓటు నమోదు చేసుకో: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థి ఓటు నమోదు చేసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమరభేరి శంఖం మోగింది ఇప్పటికీ ఓటు నమోదు చేసుకోనివారికి భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ 15 వరకు అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అందుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి సూచన మేరకు అర్హులైన విద్యార్థులకు ఉచిత ఓటు నమోదు కార్యక్రమం టిఎన్ఎస్ఎఫ్‌గా చేపడుతున్నా మన్నారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్య, లౌకికవాద రాజ్య నిర్మాణానికి కాంగ్రెస్ సేవలు అమోఘం

విశాలాంధ్ర- మదనపల్లి : 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరి అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించిన పార్టీ కాంగ్రెస్ అని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ నేత షేక్ రెడ్డీ సాహెబ్ పునరుద్ఘాటించారు. శుక్రవారం ఇందిరానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామారావు కాలనీ శ్రీనివాసులు,చీకలగుట్ట ఇస్మాయిల్ , మస్తాన్ వల్లి, షాజహాన్ బాషా, ద్వారకా నాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, మహమ్మద్ షరీఫ్.కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రెడ్డీ సాహెబ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. పార్టీ లో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోకి రావడం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో తాము పార్టీ కోసం పాటు పడ్డామని వారు స్పష్టం చేశారు. రెడ్డీ సాహెబ్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి, అభ్యర్థి గెలుపుకోసం తాము కృషి చేస్తామని ప్రకటించారు. అనంతరం రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి పెద్దలు, అనుభవజ్ఞులు, పార్టీ అభిమానులు కలిసి రావడం ఎంతో శుభదినం అన్నారు. ఏపిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిలమ్మ నేతృత్వంలో తాము అందరం సైనికుల్లా పని చేస్తామన్నారు. తండ్రి ఆశయ సాధనను షర్మిలమ్మ భుజస్కందాలపై వేసుకు న్నారని అది వీరుల లక్షణమని షర్మిలమ్మను ప్రశంసలతో ముంచెత్తారు. తమ పార్టీ పెద్దలు దేశంలో రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టో లు అన్ని వర్గాల వారిని ఆకర్షి స్తూ.... ఆలోచింపేస్తున్నాయని రెడ్డీ సాహెబ్ వెల్లడించారు. వీటితో పార్టీ చరిత్ర తిరగరాయడం తథ్యమని కుండబద్దలు కొట్టారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయడానికి దేశంలోని అన్ని వర్గాలు ఎదురు చూస్తున్నాయని రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు వై సురేంద్ర రెడ్డి, రామసముద్రం మండల అధ్యక్షులు ఖాదర్ బాషా,రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ డా ఎస్.కె.బాషా, రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ మీనా కుమారి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర, మదనపల్లి పట్టణ మహిళా ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు పాలేటి, నిమ్మనపల్లి బి సి సెల్ అధ్యక్షులు నాగరాజ, సీనియర్ నాయకులు గంగులప్ప, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, సయ్యద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్, అమీర్ జాన్, గుల్షన్, కొత్తపల్లి వెంకటరమణ, సోమశేఖర్ రెడ్డి, రాజశేఖర,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి: జాతీయ కాంగ్రెస్ పార్టీ మీడియా అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ గా తనకు పిసిసి చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి నియమించినట్లు డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. శుక్రవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ గా ఉన్న నన్ను, నా సేవలను గుర్తించి మరో పదవి ఇచ్చి నాపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు, ప్రజలకు వారధి లాగా పనిచేసి పార్టీ బలోపేతనానికి కృషి చేస్తానన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేసేంత వరకు ఒక సైనికుడిలా పని చేస్తాన న్నారు.నా నియా మకానికి సహకరించిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి, రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా గౌతమ్, డిసిసి అధ్యక్షుడు అల్లాబకష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

వరద ఆధ్వర్యంలో 100మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో మైనాగారి నాగేంద్రప్రసాద్‌తో పాటు 100మంది కార్యకర్తలు వైసీపీ నుండి టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే వరద పార్టీ కండువాలు వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారందరికి తాను, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటానని, అరాచక వైకాపా పాలనకు చమరగీతం పాడాలన్నారు. ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అథోగతి పాలు చేశారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన నాయకుడు నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో వరదరాజుల రెడ్డి పాలన చూశామని, ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్న, శాంతిభద్రతలు ఉండాలన్న వరదరాజులరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. పెద్దాయన గెలుపుకోసం శాయశక్తులా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక మూడు రోడ్ల కూడలిలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ఋషికేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా చలివేంద్రం శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పాద చారులు, వాహనదారులు తదితర ప్రజల దాహార్తిని తీర్చే టందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన మన ఊరు సేవా సమితి శీలం శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ముక్కా దంపతులు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలం రాఘవరాజు పురం గ్రామ పంచాయితీ పరిధిలో శుక్రవారం ముక్కా రూపానందరెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో వేద పండితులచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. టిడిపి కార్యకర్తలు నాయ కులు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేవిధంగా నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు మండలంలో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిం చారు. పార్టీ కార్యాలయం ప్రారంభించడంతో నియోజక వర్గంలో రాజ కీయ సమీకరణాలు రసవత్తరంగా మారను న్నాయి. నియో జక వర్గంలోని రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు 5 మండలాలలోని టిడిపి నాయ కు లను, కార్యకర్తలను, మహిళా నాయ కురాల్లను నియోజకవర్గ ఇన్చార్జి రథసారధి ముక్కా రూపానందరెడ్డి ఆప్యాయంగా పలకరించి టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురానున్నారు. త్వరలో జరగబోయే కురుక్షేత్ర సంగ్రామానికి యుద్ధసైనికుల ను సిద్ధం చేయ నున్నారు. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, తనయుడు సాయి వికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్, వేమన సుబ్రమణ్యం నాయుడు, భార్గవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, వీరాభిమానులు ముక్కా అనుచర వర్గం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోవిందం పల్లె గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర - ఓబులవారిపల్లి : ఓబుల వారిపల్లి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మురికి నీటి బాటిల్ పట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ గత కొంత కాలముగా ఓబులవారిపల్లి మండలము గోవిందంపల్లి పంచాయతీలో క్రొత్త మంగంపేటకు సంబంధించిన డ్రైనేజ్ వాటర్ మురికి నీరు గోవిందమ్మ కుంటలో కలవడముతో కలుషితమై అదే నీరు గోవిందంపల్లి ప్రజలు త్రాగి వివిధ రకములైన కాన్సర్, డెంగ్యూ, మలేరియా, గుండెజబ్బులు, కిడ్నీ సమస్యలు ఇలా అనేక జబ్బులు వచ్చి ఇబ్బందులపాలై అధిక శాతం 30 సంవత్సరాలకే మంచాన పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ రైల్వే కోడూరు సి.పి.ఐ. నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఏ.పి., యం.డి.సి. సంస్థ యం. డి చేసిన అవినీతి. మరియు కార్మికులు సమస్యలు తీర్చినటువంటి కార్మికులు ద్రోహి అంతే గాకుండా యం. డి. ఇక్క డవాసి అయినా కూడా పలుమార్లు మేము యం. డి. ని కలిసి మా యొక్క ఇబ్బందులను ఏ.పి. యం.డి.సి. సంస్థ యం. డి. దృష్టి కి తీసుకువెళ్ళినా ప్రయోజనము లేకుండా పోయింది అని వాపోతున్నారు. పేద ప్రజలకు న్యానం చేయలేనటు వంటి అధికారులు తనయొక్క ఆదాయం, తన బంధువర్గం అయినటువంటి కుటుంబ సభ్యులకు దోచిపెట్టేందుకు మాత్రమే యం. డి. పని చేస్తున్నారని అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రజలు సౌకర్యాలు తీర్చలేని అధికారులు సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తారు అని ఆరోపిస్తు న్నారు. సీ. యస్. ఆర్ నిధులు డబ్బు కోట్లాది రూపాయలు ఉన్నా మా ప్రాంతం అభివృద్ధి చెందనీయ కుండా మా గ్రామాలలో ఎస్సీ, బీసీలు ఎక్కువగా ఉన్నారని కేవలము మమ్మల్ని అణగద్రొక్కడానికే ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రైల్వే కోడూరు ఏరియా అధ్యక్షులు మోదీ శివయ్య సిపిఐ నాయకులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ సొహేల్‌తో ఎంపీ అవినాష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మాజీ మంత్రి ఖలీల్ భాషా,తనయుడు డాక్టర్ సోహైల్ వైసిపి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన సీటు రాకపోవడంతో అటు కాంగ్రెస్ పార్టీ ఇటు టిడిపి పెద్దలు పార్టీలకు ఆహ్వానించడం వస్తున్నా వార్తలు చూసి కడప ఎంపీ అవినాష్ రెడ్డి డాక్టర్ సోహెల్ ను శుక్రవారం ఆయన నివాసం లో గంటసేపు మాట్లాడడం జరిగింది. ఇటీవల వస్తున్న అపోహలను మనుషులో పెట్టుకోవద్దని కలిసి రావాలని ఎంపీ కోరినట్లు తెలుస్తుంది. దీనిపై డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైసిపి తో కలిసి పని చేస్తానని తెలిపారు. వైసిపి పార్టీ మారె ఆలోచన లేదని తెలిపారు.

వైసీపీ నుండి పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టలు పంచాయతీ ఆంజనేయ కోటల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆవుల పాపయ్య, రవికుమార్, చిన్న పుల్లయ్య, హుస్సేన్ పీరా, ఆవుల గుర్రప్ప, గణేష్, ఇరగం రెడ్డి నాగిరెడ్డి, నాగరాజు, ఈశ్వరయ్య, ఓవయ్య, గంగరాజు, వెంకటేశ్వర రెడ్డి, బండి మహేశ్వర్ రెడ్డి, మరియు వారి అనుచరు లు మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షం లో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నంద్యాల సుబ్బయ్య, నంద్యాల రవి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, పాపిరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులపై మీ ప్రతాపాలా?

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ ప్రాంతంలో నివసిస్తున్న అనేకమంది విభిన్న ప్రతిభావంతులు, తమ నివాస స్థలం కోసం రెండు సెంట్లు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే స్థానిక ఆర్‌డీఓ అర్ధరాత్రి మంది మార్బలంతో వచ్చి విభిన్న ప్రతిభావంతులు నిర్మించుకున్న గుడిసెలను కూల్చి, అక్కడ ఉన్న వస్తు సామాగ్రిని అగ్గిపెట్టి కాల్చడం అనాగరిక చర్యంగా కనబడుతున్నదని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ కారు ఆంజనేయులు ఆవేదన చెందారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్డీవో చర్యలను తీవ్రస్థాయిలో ఖండించారు. బద్వేల్ పట్టణంలో వందల ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గురై కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారుల పైన ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, సరి కదా నడవలేని వారిని, చూపు లేని వారిని, మాట్లాడలేని వార్లైన విభిన్న ప్రత్యేక ప్రతిభావంతులు శాశ్వత నివాసం కోసం ప్రభుత్వ స్థలములో రెండు సెంట్లు గుడిసెలు నిర్మించుకుంటే దౌర్జన్యంగా వారి గుడిసెలకు నిప్పు పెట్టి వారిని అక్కడ నుండి తరిమివేయడం సహించరాని చర్య అని అన్నారు.. బద్వేల్ ఆర్డీవో నిజంగా నీతి నిజాయితీ కలిగిన అధికారి అయితే బద్వేలు పట్టణంలో అనేకమంది కబ్జాదారులు కబ్జా చేసిన భూములను మేము ప్రత్యక్షంగా చూపించగలిగితే వాటిని స్వాధీనం చేసుకోగలరా? కబ్జాదారులను అదుపులోకి తీసుకోగలరా? అక్కడ ఉన్న వాళ్ళ వస్తువులు కాల్చగలరా? కనీసం వాళ్ళ పైన కేసులైన పెట్టగలరా? అని ప్రశ్నించారు.. ఎన్నికల నిబంధనావళి అమలులోకి వచ్చిన తర్వాత కూడా అధికార పార్టీకి ఏజెంట్ లా మారిపోయి అమాయకుల పైన జులుం ప్రదర్శించిన బద్వేల్ ఆర్డీవోని తక్షణం బదిలీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.. ఆర్డీవో నిజముగా ప్రజలను పరిపాలించే అధికారి అయితే విభజన ప్రతిభావంతు లు ఏర్పాటు చేసుకున్న స్థలాన్ని పరిశీలించి, అది ఆమోదయోగ్యం కానీ భూమి అయి ఉంటే వెంటనే వారితో చర్చలు జరిపి ఇది సాధ్యం కాదు అని తెలియజేసి ప్రత్యామ్నాయంగా ఇంకొకచోట రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించ దానికి ఆయన నిర్ణయం తీసుకుని ఉంటే మేము హర్షం వ్యక్తము చేసే వాళ్ళమని ఆయన అన్నారు. ఇప్పటికైనా మించిపోయినది లేదని ఆర్డీఓ స్పందించి ప్రత్యేక విభిన్న ప్రతిభావంతులతో చర్చలు జరిపి వారికి అనుకూలమైన ప్రదేశంలో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి వారికి న్యాయము జరిపించకపోతే గ్రేటల్ రాయలసీమ అభివృద్ధి వేదిక ప్రత్యక్ష పోరాటం లోకి దిగి అదే స్థలములో తిరిగే గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. విభిన్న ప్రతిభావంతుల పైన జరిగిన దాడిని స్థానిక ఎమ్మెల్యే గానీ, ప్రతిపక్ష పార్టీ నాయకులు గానీ, కనీసం పరామర్శించక పోవడం దుర్మార్గమని అన్నారు.. అదే మీ ఓట్ల కోసం అయితే వారు ఎక్కడున్నా వెతుక్కుంట పోయి ఓట్లు అడిగేవారు కదా! వారు ఆపదలో ఉన్నప్పుడు కనీసం వాళ్లను పరామర్శించాలి కదా! అని హితవు పలికారు అన్నారు.. విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు చూపించలేని పక్షములో అధికారులు మునిసిపల్ వైస్ చైర్మన్ తో సహా, బద్వేల్ పట్టణంలో కబ్జాలకు గురైన భూములు అన్నిటిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక జిల్లా కన్వీనర్ బందెల ఓబయ్య, ఓబులేసు, స్థానిక నాయకులు చంద్ర శేఖరు, జకరయ్య, రామరాజు, పాండు, బాబు తదితరులు పాల్గొన్నారు.

గేట్ పరీక్షపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కే ఎస్ ఆర్ ఎం ఇంజ నీరింగ్ కళాశా లలో, కళాశాల ఐ.ఈ.ఈ. ఈ స్టూడెంట్ చాప్టర్ విభాగం, కెరీర్ డెవలప్మెం ట్ సెల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో వివిధ బ్రాంచ్ లలో బీ.టెక్ ప్రి ఫైనల్ ఇయర్ అభ్యసిస్తూ ప్రతిష్టాత్మకమైన గేట్ పరిక్షలకు సన్నద్ధమయ్యే విధ్యార్ధులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన ప్రముఖ కోచింగ్ సెంటర్ మేడ్ ఈజీ (న్యూ ఢిల్లీ) ఫ్యాకల్టీ నిపుణులు శ్రీ షిషిర్ పెర్సాయి విద్యార్థులను ఉద్దశించి మాట్లాడుచూ ఒక నిర్దిష్ట మైన లక్ష్యాన్ని నిర్దేశించు కొని, సమగ్ర అవగాహనతో, అంకిత భావం, క్రమ శిక్షణ, పట్టుదల, నిపుణుల సలహాలు, టైం మేనేజ్ మెంట్, వంటి అంశాలు లక్ష్య సాధనకు ఎంతో దోహదపడతాయని తెలుపుతూ గేట్‌లో ఉత్తీర్ణులు ఐన వారికి ఉన్నత విద్యా అవకాశాలే కాకుండా, ఉపాది అవకాశాలూ లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్, ఈ.సీ.ఈ విభాగాధి పతి డాక్టర్ జి.హేమలత, ఈ.ఈ.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రియదర్శిని, కార్యక్రమ సమన్వయ కర్తలు డాక్టర్.వి ఆది నారాయణ రెడ్డి, డాక్టర్ చీపాటి కుమార్ రెడ్డి, కే.ఈశ్వర్ రెడ్డి, సీ.డీ.సీ విభాగ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టిడిపి కార్యకర్తలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం చల్లగిరిగల పంచాయతీలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లి సీతారాంరెడ్డి గాజులపల్లి తిరుపతిరెడ్డి, పోలు గురువురెడ్డి, బండి చెన్నారెడ్డి, బండి శ్రీనివాస్‌రెడ్డి, బండి రమణారెడ్డి, బండి జయరాం రెడ్డి, బండి రాఘవరెడ్డి 8 కుటుంబాలు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పిఆర్ అడ్వైజర్ నాగార్జున రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు రాబోవు జగనన్న ప్రభుత్వానికి మా వంతు సహాయంగా నేడు పార్టీలో చేరుతున్నామని ఈ ఐదు సంవత్సరాలు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ధ్యేయంగా పాలన సాగించారని మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకొని ప్రజలందరికీ మంచి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కోస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, నారాయణరెడ్డి, కొండ రమణారెడ్డి, రమేష్ రెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండల వ్యాప్తంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచారం కార్యకర్తల్లో జోష్ వచ్చింది. కడప-చెన్నై జాతీయ రహదారి, జెఎంజే కళాశాల ఎదురుగా ఉన్న పెంచల నరసింహస్వామి ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తాయన్నారు. గడప గడపకూ చేరిన నవరత్నాలతో గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైసీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా తనను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు అందుబాటులో ఉండి సిద్ధవటం మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో బలమైన వైసీపీ ని ఓడించడానికి టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పెద్దల జపం చేస్తున్నాడని రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రతి కుటుంబం చిరునవ్వుతో జీవిస్తున్నారన్నారు. రాబోయే ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీ ని ఆదరించాలని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమవుతుందన్నారు. అనంతరం వారు సిద్దవటం, వంతాటిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల వైసీపీ ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి, అకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు ఉపాసి శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, వైసీపీ నాయకులు తుర్రా ప్రతాప్, నాగం నరసింహా రెడ్డి, మండల కో- ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, మైనారిటీ నాయకులు హిదాయతుల్లా, వైసీపీ యువ నాయకులు ఆలం క్రిష్ణ చైతన్య, మాచనూరు సుబ్బారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిపి, చీఫ్ సెక్రటరీని బదిలీ చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర డిజిపి, చీఫ్ సెక్రటరీని బదిలీ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్కు పంపిన వినతి ద్వారా విజ్ఞప్తి చేశానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్ లో టిడిపి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీజీపీ, చీఫ్ సెక్రటరీ, జగన్ రెడ్డి ముగ్గురు కడప జిల్లాకు చెందిన వారేనని, డిజిపి, చీఫ్ సెక్రటరీని జగన్ రెడ్డి చెప్పుచేతల్లో ఉంచుకొని ఎన్నికలు జరుపుకోవాలని చూస్తున్నారని ఆయన అనుమానాన్ని వ్యక్తపరిచారు. డాక్టర్ సుధాకర్ ను మాస్క్ అడిగినందు కు పోలీసులు ఆయన మరణించే అంతవరకు వేధించారని, అనంత బాబు ఎస్సీ వ్యక్తిని చంపి డోల్ డెలివరీ చేశారని, అంగళ్ల వద్ద వైసిపి కవ్వింపుల్లో 600 మంది టీడీపీ నాయకులు, కార్య కర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారని ఆయన గుర్తు చేశారు. నంద్యాల, గిద్దలూ రులో వైసీపీ గూండాలు బరితెగిం చారని, చిలకలూ రిపేటలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో భద్రత కల్పించడంలో పోలీసులు వైఫల్యం చెందారని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలంటే ఎన్నికల కమిషన్ డిజిపి, చీఫ్ సెక్రటరీలను బదిలీ చేసి, ఆ స్థానాల్లో ఇతర రాష్ట్ర అధికారులను నియమింప చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వీరయ్య, టిడిపి మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పాల్గొన్నారు.

పుష్పగిరి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-కడప : క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పుష్పగిరి స్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాల యాజమాన్యం ప్రశంసా పత్రాలు అందజేశా రు. కడప నగరంలోని పుష్పగిరి స్కూల్లో ఒకటవ తరగతి చదువుతున్న ఎం.తరుణ్ కుమార్ రాజు క్రీడల్లో మొదటి బహుమతిగా ప్రశంశ పత్రంతో పాటు గోల్డ్ మెడలు అందజేశారు. ఇదే స్కూల్లో మూడవ తరగతి చదువు తున్న మన్యం. బ్రాహ్మ ణి కూడా ప్రతిభకు గుర్తింపుగా ప్రశంసా పత్రంతో పాటు సిల్వర్ మెడ ల్స్ అం దించారు. పుష్పగిరి ఢిల్లీ ఇం టర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ వికానంద రెడ్డి, కళాశా ల ప్రిన్సిపాల్ హరికృష్ణలు వీరితో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రా లు, మెడల్స్ అందజేసి వారిలో క్రీడా స్ఫూర్తిని నింపడంతో పాటు ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ షేక్. రజియా, ఉపాధ్యాయురాలు సుస్మిత, విజయ, రాధిక, నిత్య, మునేశ్వరి, భారతి విద్యార్థులుపాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పనికి ఎక్కువ సంఖ్యలో కూలీలు రావాలి

విశాలాంధ్ర -కమలాపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనికి ఎక్కువ సంఖ్యలో కూలీలు రావాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల పరిధిలోని ఎర్రగుడి పాడు గ్రామ పంచాయతీ కి చెందిన ఉపాధి కూలీలు పనిచేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ వేతన వివరాలు, చేస్తున్న పనులు ఆరా తీశారు. ఎక్కువ మంది పనికి వచ్చేలా చూడాలని గ్రామానికి దగ్గరలో పని పెట్టె అవకాశాలను చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనం తరం మస్టర్‌లో కూలీల హాజరు, మొబైల్ ద్వారా హాజరు అప్‌లోడ్ చేసే విధానం పరిశీలిం చడం జరిగింది. పనులు ఇంకా ఎక్కువ గుర్తించి గ్రామంలో పని జరిగేలా చూడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పార్థసారథి, జేఈ ఉపేంద్ర, టీఎ సురేష్ రెడ్డి, కార్యదర్శి బ్రహ్మ నందరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చరణ్, ఎఫ్ఏ వెంకటసుబ్బయ్య హాజరయ్యారు.

ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత పర్చండి

(మొదటి పేజీ తరువాయి) పార్టీలు నిర్వహించే ఎటు వంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తీసుకునేలా చూడాలన్నారు. నేరుగా గానీ, ఎన్కోర్ పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలన్నారు. పర్మిషన్ రిక్వెస్టుల స్వీకరణలో మన జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. అలాగే శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబందించి... పెండింగ్ లో ఉన్న ఫార్మ్-7 లను, ఫార్మ్-8 లను చట్టబద్ధమైన విదానంలో ఈ నెల 26 లోగా పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దన్నారు. క్రమపద్ధతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫార్మ్-6 లను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు సంబంధించి... ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌసర్ భానో, చంద్రమోహన్, ఆర్వోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, ప్రత్యూష, ఎస్.ఎస్.ఏ. పివో డా.ప్రభాకర్ రెడ్డి, డీఐవో విజయ్ కుమార్, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూపర్ వైజర్లు ఎం.గుణవతి, కె.యశోధ, ఎస్.వెంకటరత్నమ్మ, ఎ.సుబ్బలక్ష్మి, అంగన్ వాడి కార్యకర్తలను ఆదేశించారు. రైల్వేకోడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం ఉంగరాలనగర్ అంగన్ వాడి కేంద్రంలో సూపర్ వైజర్స్ అద్వర్యం లో జరిగిన ఫోషణ పక్వాడా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల, తల్లి పాల విశిష్టత గురించి అవగాహన కల్పిం చారు. చిన్న పిల్లల బరువు, ఎదుగుదల పై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. పిల్లల రక్తహీనత పైన కూడా దృష్టి పెట్టాలన్నారు. అంగన్‌వాడి పరిసర ప్రాంతాలను, మరుగుదొడ్ల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యతపై చైతన్యం తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు,ఆయా లు, చిన్నపిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శన

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో" జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియం" ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల విద్యార్థులతో పాటు, వివిధ కళాశాల నుంచి అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు.రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటిరోజు "ఆర్ట్ గ్యాలరీ" నిర్వహించారు ఈ ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల పెయింటింగ్లని ప్రదర్శించారు. టెక్నికల్ సింపోజియం వలన విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగు పడుతుందని భవిష్యత్తులో వారు మరింత ముందుకు పోవడానికి తోడ్పడుతుందని వివరించారు. కళాశాల చైర్మన్ . రామ్మోహన్ రెడ్డి విద్యార్థులు తయారుచేసిన పెయిం టింగ్స్ బాగున్నాయని అభినందించారు.ప్రిన్సిపల్ డాక్టర్. కె. సతీష్ బాబు మాట్లాడుతూ సెమీ కండక్టర్స్ వాటి ప్రత్యేకత వాటి వలన కలుగు ఉపయోగాలను ట్రాన్సిస్టర్ మోడ్రన్ ప్రాసెసర్ల గురించి వివరించారు. ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్. ఎం .జగదీష్ బాబు మాట్లాడుతూ మన కళాశాల నిర్వహిస్తున్న టెక్నికల్ ఈవెంట్లకు వివిధ కళాశాలల నుంచి మంచి స్పందన వస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల విద్యార్థులు, వివిధ కళాశాల నుంచి వచ్చిన అనేక మంది విద్యార్థులు, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక బృందం, విద్యార్థి గణం పాల్గొని జాతీయస్థాయి టెక్నికల్ సింపోజియంను జయప్రదం చేశారు.

మిట్స్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు సివిల్ ఇంజనీరింగ్ ప్రపంచ జల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక సందర్భం అని, ముఖ్యంగా ఈ సంవత్సరం బెంగళూరు నీటి సంక్షోభంతో మనకు నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని, రుతుపవనాల ప్రభావం తగ్గిపోవడం, భూగర్భ జలాలు ఎండిపోవడంతో టెక్ హబ్ గా ఉన్న మన బెంగళూరులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడింది అని అన్నారు. నీటి సంరక్షణ చర్యలు చేపట్టి, పృథాను అరికట్టకపోతే భవిష్యత్తులో పరిస్థితి అధ్వానంగా ఉంటుందనడానికి బెంగళూరు నగరమే మనకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి వీటి పై అవగాహన కల్పించాలని నీటిని కాపాడాలని, ప్రతి నీటి బొట్టూ విలువైందనే విషయాన్నీ తెలియజేయాలని అన్నారు. కార్యక్రమం లో అడ్వైసర్ డాక్టర్ తులసి రామ్ నాయుడు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆదరించి గెలిపించండి పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి



విశాలాంధ్ర-పీలేరు: - వైసీపీ అంటేనే సంక్షేమం అభివృద్ధి అని వైసిపి ప్రధాన ధ్యేయమని వైసిపి యువ నాయకులు యంగ్ స్టార్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి శ్రేణులు నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి యూత్ లతో కలిసి శుక్రవారం పెద్ద మసీదు వీధి నందు వైసిపి ప్రచారంలో పాల్గొన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో నిరుపేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సీఎం జగన్మోహన్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలతో సంక్షేమ పథ కాలు అమలు చేశారని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదా రునికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని అన్నారు. పీలేరు నియోజకవర్గ ప్రజలు ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని,పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని ఆదరించి గెలిపించాలని ఆయన ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీలేరు వైసీపీ యువ నాయకులు, హబీబ్ బాషా, పీలేరు వైసీపీ సీనియర్ నాయకులు షఫీ,వైస్ ఎంపీపీ చలపతి, వార్డుమెంబెర్స్ అభిద్,ఏఎంసీ డైరెక్టర్ మునీర్,వైస్సార్సీపీ సీపీ లీడర్స్,జీలానీ, కదిరి రఫీ, మాసూద్, మహబూబ్ బాషా, రహం తుల్లా, ముస్తక్, షారు, కర్మతుల్ల, జావీద్, జెట్టి మణి, హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం:నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నియోజకవర్గంలోని కేవీ పల్లి మండలంలో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మండలంలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ టిడిపిని ఆదరించి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం కెవి. పల్లి మండల టీడీపీ పార్టీ అధ్యక్షురాలు గీతమ్మ, రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరి కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.మండలంలో కేవీ పల్లి గ్రామం కొత్తవడ్డిపల్లి, మర్రిపాటివారిపల్లి, పూజారివాండ్లపల్లి, చిల్లవాండ్లపల్లి, మూలహరిజనవాడ, ఇరివాండ్లపల్లి, మూలవడ్డిపల్లి, గంగువారిపల్లి, మూలకొత్తపల్లి, చెరువుకిందపల్లి, లక్మిరెడ్డిగారిపల్లి,లక్మిరెడ్డిగారిపల్లి కాలనీ లో భవిష్యత్తు గ్యారంటీ శంఖారావం బాబు సూపర్ 6 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యమని ఎక్కడ చూసినా అరాచకాలు,దోపిడీలు, భూ కబ్జాలు,డ్రగ్స్,మాఫియా మైనింగ్,ఇసుక దందాలతో వైసిపి రాష్ట్రమంతటా అరాచకం సృష్టించిందని అన్నారు.యువతకు ఉద్యోగాలు లేవని, అన్ని రంగాల వారిని వైసీపీ భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు. టిడిపిని ఆదరించి గెలిపించాలని,రాష్ట్రం బాగుపడాలంటే, సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఒక చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరు వైసిపి ప్రభుత్వ అరాచకాన్ని దృష్టిలో ఉంచుకొని టిడిపిని ఆదరించి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలోటీడీపీ శ్రేణులు, నేతలు, నాయకులు, టీడీపీ కార్యకర్తలు, నల్లారి అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

వైద్యుడి బాధ్యతలు స్వీకారణ

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి లో సీ ఏ యస్ స్పెషలిస్ట్ సర్జన్ గా డాక్టర్ మొహమ్మద్ వసీమ్ బాధ్యతలు నిర్వహించారు, ఈయన చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రి లో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు సర్జన్ గా విధులు నిర్వహించారు, పీలేరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ కి మూమెంట్ ఆర్డర్ సమర్పించారు. సేవే మార్గం గా వివిధ ఉచిత కార్యక్రమాలు చాలామంది పేషెంట్స్ దగ్గర మంచి వైద్యుడిగా ఈయన పేరు పొందారు, ప్రజలకు మరింత సేవలు అందించడానికి కృషి చేస్తానని డాక్టర్ మొహమ్మద్ వసీమ్ తెలిపారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఉప విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-పీలేరు:-శ్రీరామ్ పురుషోత్తం ఉప విద్యాశాఖ అధికారి మదనపల్లి డివిజన్ వారు శుక్రవారం కేవీ పల్లి మండలంలో గల పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మరియు కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేజీబీవీ లోని తొమ్మిదవ తరగతి విద్యార్థినులతో లతో ముఖాముఖి సంభాషణ నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆంగ్లం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థినుల లక్ష్యసాధనకై ఐదు మార్గాలు అయినటువంటి క్రమశిక్షణ, కోరిక,సంకల్పం, అంకితభావం ఆరోగ్యం గురించి వివరించారు. పాఠశాలలో అన్ని తరగతి గదులను తనిఖీ చేశారు. పాఠశాల బోధనా సిబ్బందిని విద్యార్థినుల సామర్థ్యాల గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రావణి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన మహిళ



విశాలాంధ్ర-మదనపల్లి : ఉద్యోగాలు ఇప్పిస్తానని ఓ మహిళ ఆడ పిల్లలను మోసం చేసిన ఘటన మదనపల్లిలో వెలుగు చూసింది. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. నిమ్మనపల్లికి చెందిన నందిని మదనపల్లి, నిమ్మనపల్లి తదితర ప్రాంతాలలో నిరుద్యోగ యువతలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని 10 నుంచి 20వేలు వరకు సుమారు 100 మంది వద్ద వసూలు చేసింది. ఉద్యోగాలు ఇప్పించక పోవడంతో మోసపోయిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు పెద్దఎత్తున బాధితులు రావడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

టిడిపిని గెలుపుకోసం ప్రత్యేక ప్రార్థనలు

-నల్లారి తనుజా రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:- బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి జెండా మాను వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి యా అల్లా టిడిపిని గెలిపించు అని ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా జెండా మాను వీధి,బోయపాలెం వీధి, పెద్ద మసీదు వీధి, కట్టు కాలవ విధులలో నల్లారి తనూజ రెడ్డి విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి తనుజా రెడ్డి ప్రతి ఇంటింటికి తిరిగి టిడిపి జనసేన ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి టిడిపిని ఆదరించి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అప్పులతో కాకుండా అభివృద్ధిచేసి పెట్టుబడులు రప్పించి, ఉద్యోగాలు తెప్పించి, ఆదాయాన్ని సృష్టించి,ఆ ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు.తన చెల్లికే న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేస్తాడని,విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు.మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారు,మూడు రాజధానులన్న ముచ్చటే కానీ ఒక్క ఇటుక అయినా పేర్చింది లేదని అన్నారు.టీడీపీ,జనసేన అధికారంలోకి రాగానే తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థినికి సంవత్సరానికి 15,000 ఇస్తుందని,దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరు ద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇస్తూ అన్నివిధాలుగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామ గ్రామానికి రక్షిత నీటి పథకం ద్వారాశుద్ధిచేసినకుళాయినీటినిఅమలుచేస్తాము. పేద,సామాన్య,మధ్య తరగతి కుటుంబాలను సంప న్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుం టుందని అన్నారు. ప్రముఖ నాయకులు,టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మదనపల్లెలో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి : పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు మదనపల్లె టూ టౌన్ సీఐ యువరాజు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఎస్టేట్ రోడ్లో ఉన్న డీ మార్ట్ కొంతమంది మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందిందన్నారు. వెంటనే వెళ్లి విచారణ చేస్తుండగా వారు పోలీసులపై దాడికి యత్నించారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

రాజంపేట రాజకీయం రసవత్తరం

- వైయస్సార్సీపి వర్సెస్ టిడిపి
- 2014లో టిడిపి, 2019లో వైఎస్ఆర్సిపి విజయం
- ముచ్చటగా మూడోసారి పోటీకి సిద్ధం
- ఉత్కంఠ భరితంగా రాజంపేట నియోజకవర్గం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గంలో 2024లో జరిగే ఎన్నికలు ఉత్కంఠ భరితంగా మారనున్నాయి.1982 నుంచి రాజంపేటలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకు పోయింది. ఇటువంటి తరుణంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ముందస్తు ప్రణాళికలతో వేడివేడిగా ప్రయాణం చేస్తున్నాయి. పాలక పక్షం వైసీపీ, ప్రతిపక్షం టీడీపీ, జనసేన, మరోపక్క కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యనే వైయస్సార్ కుమార్తె షర్మిలను రంగంలోకి దించడంతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అందులో భాగంగానే ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో రోజురోజుకు రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట నియోజకవర్గంలో దాదాపుగా 2,30 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నట్లు సమాచారం.తాజాగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.రాజకీయ పార్టీలు మాత్రం తమ విధి విధానం లేని మేనిఫెస్టోలను సోషల్ మీడియా ద్వారా అధికారంలోకి వచ్చేందుకు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. 2014 ఫిబ్రవరిలో రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజలు టిడిపిని గెలిపించారు. 2014 ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుండి టిడిపి తరపున మేడా మల్లికార్జున రెడ్డి పోటీ చేసి వైసిపి అభ్యర్థిపై గెలుపొందాడు. 2019 ఎన్నికల్లో టిడిపి నుండి మేడా మల్లికార్జున రెడ్డి వైసీపీలోకి వెళ్లి వైసీపీ తరపున పోటీ చేసి టిడిపి అభ్యర్థి పై గెలుపొందాడు. ఇటువంటి నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి జరిగే ఎన్నికలు రాజంపేటలో ఉత్కంఠను రేపుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ వైసిపి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలో విస్తృతంగా కార్యకర్తలతో, నాయకులతో సమావేశా లు నిర్వహిస్తూ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. అయితే టిడిపి, జనసేన పొత్తు లో భాగంగా అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తున్నారు.

మూడోసారి పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు : రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పాలన గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమం పైన దృష్టి సారించి ప్రతి కుటుంబానికి ఏదో విధంగా నగదు రూపంలో చెల్లించింది.కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఈ వాస్తవాన్ని గుర్తించిన టిడిపి శ్రేణులు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, కార్యదర్శి లోకేష్, ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు గత రెండు సంవత్సరాలుగా విస్తృతమైనటువంటి ఆలోచనతో, పర్యటనలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం ఎదురుచూస్తున్నటువంటి టిడిపి శ్రేణులు ఎలాగైనా విజయం సాధించాలని, ఎప్పటికప్పుడు పదునైన ఆలోచనలతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో 2024లో రాజంపేట నియోజకవర్గం లో జరిగే ఎన్నికలు రసవత్తరంగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అలుపెరుగని పోరాటయోధుడు బత్యాల

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గంలో కత్తి పట్టని యుద్ధంలో ప్రత్యర్థులను అణగ దొక్కిన ధీరుడు, పోరాట యోధుడు బత్యాల చెంగల్‌రాయుడు అని ఈయనకు రాజంపేట అసెంబ్లీ టికెట్ దాదాపుగా ఖరారైనట్లు మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల బాషా అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో తన ఉనికి నిరూపించుకోవాలంటే రాబోయే రోజుల్లో నిజాయితీ పరుడు, నిస్వార్థపరుడు, పోరాట యోధుడు బీసీఆర్‌కే టిక్కెట్ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర యువజన నాయకుడు నారా లోకేష్ బాబు ఆశీస్సులు బీసీఆర్‌కే ఉన్నాయని రాజంపేట నియోజకవర్గంలో యుద్ధభేరికి సిద్ధమైన నాయకుడు బీసీఆర్ అని సుంకేసుల బాషా అన్నారు. సుంకేసుల బాషా కూడా నీతి నిజాయితీకి కట్టుబడే వ్యక్తి అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీలో తెలుగుదేశం, రాజంపేట ఎంపీ టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సీపీ అరాచకపాలనకు చరమగీతం పాడాలంటే బత్యాల చెంగల్‌రాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం రౌడీయిజం, ఇసుకమాఫియా, మట్టి, భూ మాఫియా, మద్యం మాఫియాకు రాజంపేట నియోజకవర్గంలో అడ్డుకట్ట వేయాలంటే బీసీఆర్‌తోనే సాధ్యమని ఆయన జోష్యం చెప్పారు. ఈ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా బతకాలంటే రాష్ట్రంలో చంద్రబాబు రాజంపేటలో బీసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

నేడు 'కామోత్సవ దహనం' పుస్తకావిష్కరణ సభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : యోగివేమన విశ్వవిద్యాలయం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈనెల 23వ తేదీ సాయంత్రం 5గం టలకు ఈదర గోపీచంద్ రచించిన "కామోత్సవ దహనం" పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా.తుమ్మలూరు సురేష్‌బాబు తెలిపారు. పుస్తకావిష్కరణ సభకు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. యుగ కవి శేషేంద్ర రాసిన మొదటి- చివరి వివాదాస్పద అశ్లీల సీరియల్‌పై ఏడేళ్ల పాటు అనేక ప్రజా సంఘాలు జరిపిన న్యాయ- సాహితీ- ప్రజా-నైతిక పోరాటాల సచిత్ర చరిత్ర పుస్తకం అన్నారు. అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా వచ్చిన రచనలపై చర్చ ఉంటుందని వివరించారు. అశ్లీలతా ప్రతిఘటన వేదిక ప్రతినిధులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల సభ్యులు, సాహితీ వేత్తలు, సాహితీ ప్రియులు హాజరుకావాలని కోరారు.

సీఎంగా చంద్రబాబు,ఎమ్మెల్యేగా షాజహాన్ బాష గెలుపు చాలా అవసరం

రాష్ట్రంలో ఇసుక, కొండలు మాయం... మళ్లీ అధికారమిస్తే రోడ్డున పడతాం :జనసేన

విశాలాంధ్ర- మదనపల్లి : ఆంధ్ర రాష్ట్రంలో ఇసుక, కొండలు మాయం అయిపోతున్నాయి. మళ్లీ అధికారం ఇస్తే మనం రోడ్డున పడతాం జాగ్రత్త అంటూ జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు హెచ్చరించారు.. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సీఎంగా , మదనపల్లికి ఎమ్మెల్యేగా షాజహాన్ భాష చాలా అవసరమని ఆయన అన్నారు.. శుక్రవారం ఉమ్మడి షాజహాన్ భాష నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్. జె. వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తరవాత టిడిపి సభ ప్రాంగణం కళకళలాడుతుంది... వైసీపీ సభ ప్రాంగణం ప్రజలు లేక వెలవెల పోతుంది.. 15 ఏళ్ల తర్వాత టిడిపి జెండా ఎగరవేస్తున్నామన్నారు.టిడిపి నాయకులపైఅనేక కేసులు నమోదు చేశారు.చికిల బయలు సర్పంచ్ ప్రభాకర్ పై 12 కేసులు పెట్టారు.. అయినా బేధరకుండా టీడీపీ పార్టీ కోసం పని చేస్తున్నారు. ఇటువంటి నాయకులు పార్టీ కి చాలా అవసరమన్నారు. కార్యకర్తలను, నాయకులను వైసీపీ ప్రభుత్వం వేదిస్తుంది..అయినా కూడా అత్యధిక సీట్ల తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు..ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మాట్లాడుతూ వైసీపీ పరిపాలన లో ప్రజలు, ఉద్యోగులు, పూర్తి అసంతృప్తి తో ఉన్నారు. రాక్షసుడుని అంతం చేయడానికి మూడు పార్టీలు ఏకం కావడం శుభ పరిణామమన్నారు.ఎవరు ఊహించని విదంగా ఉమ్మడి అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలుపుంచుకుందామన్నారు. టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ యస్. యమ్.. రఫీ మాట్లాడుతూ 16 వేల కోట్ల లోటు బడ్జెట్ లో రాష్ట్రం ఉన్నా ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం అందచేశారు.మదనపల్లి మసీద్ ల అభివృద్ధి కొరకు 4 కోట్లు నిధులు విడుదల చేశారు..ముస్లిం లకు అత్యధికంగా రిజర్వేషన్ కలిపించారు.. వారి ఆర్థిక ఎదుగుదలకు మాజీ సియం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేసారని కొనియాడారు..ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు సుధాకర్ మాట్లాడుతూ 10 ఏళ్ళు ఎంపీ గా ఉండి, మదనపల్లి కి ఏం చెయ్యలేదు..సభలు పెట్టి గొప్ప గా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని హేళన చేశారు..టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు యస్. ఏ.మస్తాన్ షాజహాన్ బాషా పై నమ్మకం తో వేంపల్లి, బసిని కొండ,మెట్రో యువత పార్టీ లో చేరడం శుభ పరిణామం. రాష్ట్రంలో అరాచకం పాలనా కొనసాగుతుంది.ప్రధాన మంత్రి సభ జరిగితే ఆ సభ లో మైక్ లు కట్ చేశారు.. పోలీసులు కూడా సభ కు సహకరించలేదు.. ప్రధాన మంత్రి సైతం అరాచకం పాలనా చూసాడు.. గంజాయి,డ్రగ్స్, నకిలీ మద్యం కు కేరాఫ్ గా మారిపోయింది.. అఖండ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సహకరించలని ఆయన కోరారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ 2019లో మనం చాలా తప్పు చేశాం.. మళ్లీ అధికారం ఇచ్చి ఆ తప్పు చెయ్యకూడదని ప్రజలను కోరారు... ఈ వైసీపీ ప్రభుత్వం లో కొండలు, ఇసుక, మాయం అయిపోతున్నాయి. ఎమ్మెల్యే గా షాజహాన్ బాషా, రాష్ట్రానికి సియంగా చంద్రబాబునాయుడు అవసరం. సైకో జగన్ రెడ్డికి మళ్లీ అధికారం ఇస్తే మనం రోడ్డునా పడతామన్నారు.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా మైనారిటీ నాయకులు కాదని,జనరల్ నాయకులన్నారు.. అధిష్టానంవెతికి మరి అభ్యర్థి గా షాజహాన్ బాషా కు ఇవ్వడం తోనే గెలుపు ఖాయం అయ్యింది..షాజహాన్ బాషా పార్టీ కార్యాలయన్ని కనుకొని మరి టీడీపీ పార్టీ లోకి చేరుతున్నారు..ఇది గెలుపు కు నాంది అని అన్నారు.. ఎమ్మెల్యే గా గెలిచిన తరవాత మదనపల్లి ఎంతో అభివృద్ధి చెందుతుంది.. అదే విదంగా మదనపల్లి ని జిల్లా కోసం కృషిచేసి తీసుకురావడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ ద్వారా రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఎదగడమే చంద్రబాబు లక్ష్యం.. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ వాస్తవాలు మాట్లాడకుండా మసి పూసి మారేడు కాయ చేస్తారని ఎంపీ మిథున్ రెడ్డి పై విమర్శలు చేశారు..వైసిపి ఎమ్మెల్యే, ఎంపీలకు కౌంట్ డౌన్ స్టార్ అయ్యింది... చంద్రబాబు సియం అయినా వెంటనే మదనపల్లిని జిల్లా చేస్తారు..మెడికల్ కాలేజ్ లో ఉద్యోగాల పేరు చెప్పి 4.5లక్షలు వసూల్ చేస్తున్నారు.. ఎవరు డబ్బులు ఇవ్వవద్దని సూచించారు .మేము లీగల్ గా కోర్టు కు వెళ్తున్నామని డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఆయన సూచించారు. రాజ్య సభ సాక్షి గా విజయ సాయి రెడ్డి సపోర్ట్ చెయ్యలేదా.. వీడియోలు నా వద్ద ఉన్నాయి ..రుజువు చూపిస్తా.. తలాక్, సి.. ఏ. ఏ.. బిల్లుకు మద్దత్తు ఇవ్వలేదా అని ప్రశ్నించారు . బీజేపీ పార్టీ లో లేకపోయినా ఎంపీ మిథున్ రెడ్డి ప్రొటెమ్ స్పీకర్ కాలేదా... ఆరు కోట్ల ప్రజలు కోసం చంద్రబాబు నాయుడు పోరాటం చేశారు. రాష్ట్ర శ్రేయస్సు కోసమే పొత్తు పెట్టుకున్నారు.మదనపల్లికి 1.4 టి. యమ్. సి నీళ్ల అవసరం ఉందని అధికార పార్టీ నాయకులు ప్రజల అవసరాన్ని తీర్చలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ వనరులు లేకుండా కొదవ పెట్టేసారు.. మహిళలకు రక్షణ లేదు.. వారికి రక్షణ అందాలంటే చంద్రబాబు సియం కావాలి..ప్రభుత్వం రాష్ట్ర యువతను కొకైన్ కు బానిసలుగా మార్చేసిందన్నారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారన్నారు. అనంతరం యువ నాయకులు సంధ్యాల హరి ఆధ్వర్యంలో 150 మంది యువత టిడిపి పార్టీలో చేరారు..ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యస్. ఏ. మస్తాన్,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్., టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నాదెండ్ల వెంకట శివన్న సంఘం హరిరాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్. జె. వెంకటేష్,జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,సీనియర్ నాయకుడు దారం హరిప్రసాద్,రాట కొండ మధు బాబు, నాగూర్ వలి, శంషీర్, పూలకుంట్ల హరి, యస్. యమ్. రఫీ, రాగినేని రఘపతి,కాపు సంఘం జిల్లా నాయకులు గిరీష్, నవీన్ చౌదరి, కంచెర్ల మల్లికార్జున నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

మానవ ప్రగతికి జలం జీవనాధారం

విశాలాంధ్ర-వేంపల్లె: మానవ ప్రగతికి జలం జీవనాధారమని ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణాధారం జలమని సమస్త జీవకోటికి మనుగడకు జలం ప్రాముఖ్యమన్నారు. జల వనరులను సంరక్షించుకుంటూ , వృధ్ధముగా వినియోగించకుండా భావితరాలకు మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి విద్యార్థుల చేత ప్రపంచ జల దినోత్సవం ప్రతిజ్ఞను చేయించి నీటి వినియోగం , సంరక్షణ , ఆవశ్యకత యొక్క విలువలను తమ గ్రామాలలో తెలియచేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షఫీవుద్దీన్ , రాజారెడ్డి, పీ.డి తేజేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూ రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ ముందు భాగంలో గల ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నప్ప టికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానిక ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండానే అధికార పార్టీకి చెందిన పలువురి అండదండల తో హైస్కూలు ముందు భాగంలో దుకాణ నిర్వహణకు వీలుగా బంకులు ఏర్పాటు చేసుకుంటున్నారని ఆయన గుర్తుచేశారు. వీటి ఏర్పాటు కారణంగా అటు విద్యార్థులకు, ఇటు ట్రాఫిక్‌కు సమస్య ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమణలను వెంటనే తొలగించని పక్షంలో మరిన్ని ఆక్రమణలు పుట్టుకొస్తాయని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమిత బంకులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

సుగవాసికి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శిగా నూతనంగా ఎన్నికయిన సందర్భం గా టీడీపీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయచోటి తాలూకా చిన్నమండం మండలం వండాడి గ్రామం టీడీపీ నాయకుడు జనరిక్ మెడికల్ స్టోర్ యజమాని మల్లారి రెడ్డివర ప్రసాద్, రాయచోటి పట్టణం కొత్తపేటకు చెందినముని నాయుడులు సత్కరించిన వారిలో ఉన్నారు.

ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల (25-3-2024) సోమవారం సాయంత్రం కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కడపలో అమీన్ ఫంక్షన్ ప్యాలెస్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి హాజరవుతారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్, డాక్టర్ సరెడ్డి తులసి ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లింల పవిత్ర పండుగని, రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిందన్నారు. నమాజు, రోజా, జకాత్, ఇఫ్తార్లు రంజాన్ మాసంలో ముఖ్యమైన కార్యక్రమాలున్నారు. రోజా అంటే ఉపవాసమని ఉపవాసం వల్ల ఎదుటివారి ఆకలిని గుర్తించడం జరుగుతుందని అన్నారు. దీనివలన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అదుపులో ఉంటాయని అన్నారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, కడప నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి, సంఘ సేవ కుడు సలావుద్దీన్, లయన్ పి.ఖాసింఖాన్, ఆడిటర్, మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్ల సుజాత్ అలీఖాన్, అష్రఫ్ అలీఖాన్, ఖాదర్‌బాషా, మోపూరు వెంకటరమణారెడ్డి, మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మల్లెం విజయ భాస్కర్, ప్రసాద్ బాబు, అమర్, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, వినయ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదు: కమిషనర్ రమణారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నా రు. పులివెందుల పట్టణంలో శుక్రవారం ఆయన పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయడం వల్ల ఆయా ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంటాయని, దీనివల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలుతాయి అన్నారు. ఈ సందర్భంగా ముద్దనూరు రోడ్, జూబ్లీ బస్టాండ్ దగ్గరున్న పెద్దకాలువ పరిశీలించి అక్కడ కాలువనందు చెత్తని వేయకుండా ఒక కంచె ని ఏర్పాటు చేసి అక్కడ పడుతున్న చెత్తని ఎప్పటి కప్పుడు తొలగించేలా ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు, అనంతరం గోపీవీహార్ స్ట్రీట్ లోని పెద్ద కాలువను సంద ర్శించారు, తర్వాత చిన్న న్న రూమ్ ల నందు ఇంటింటి తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని పుర ప్రజలకు అవగాహన కల్పించి, చెత్తని బహిరంగంగా వేయకూడదని వార్డు నందు పర్యటించి అవగాహనా కల్పించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. అనంతరం జండామాను వీధినందు రోడ్ పై ఉన్న గుంత ని పూడ్చివేసి మరమ్మత్తు చేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు, అనంతరం తడి, పొడి చెత్తలను అన్లోడింగ్ పాయింట్ ని పరిశీలించారు. కార్యక్ర మంలో మున్సిపల్ డీఈ సురేంద్ర సార్ , శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ ఏఈ లు పవన్, ఏకనాథ్ పాల్గొన్నారు.

పేదలందరికీ న్యాయం జగనన్నతోనే సాధ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదలందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ సీఎం గా జగన్ ను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంబేపల్లె మండలం గుట్టకుంటల్లో ఉదయం 6 గంటలకే ఎన్నికల ప్రచారాన్ని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గౌర్ల ఉపేంద్రా రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషణ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డిలతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. చౌటపల్లె, జాండీ గారిపల్లె, నల్లగుట్టపల్లె, సిద్దారెడ్డి గారిపల్లె, దండు వాండ్లపల్లె,దిగువ రాచపల్లె, ఎగువ రాచపల్లె,గుట్టకుంట్ల కస్పా, చింతవనం, కత్తివాండ్లపల్లె, ఆవుల వాండ్లపల్లె, హరిజన వాడ,దళిత వాడ లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి, జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ,అభివృద్దిని వివరించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు,ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు మేలు చేయాలన్న అజెండా జగన్ దన్నారు.కాళ్ళు పట్టుకుని పొత్తులు పెట్టుకోవడమే చంద్రబాబు అజెండా అని అన్నారు. 99.5 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్ ది అయితే ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా మ్యానిఫెస్టోను సైతం ఆన్ లైన్ లో లేకుండా చేసిన నీచ చరిత్ర చంద్రబాబుదన్నారు. ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి...: ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి చౌటపల్లె, జాండీగారిపల్లె లలో ముస్లిం మైనారిటీలు ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా మైనారిటీలు మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీలుకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సీఎం జగన్ మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారని, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనారిటీలుకు అగ్రతాంబూలం ఇచ్చారని,సబ్ ప్లాన్ ఏర్పాటు, మౌజం, ఇమామ్ సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారని, వైఎస్ కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆ ప్రాంతాల మైనారిటీలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు మాసన వెంకటరమణ, వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథ రెడ్డి, శివారెడ్డి (చిట్టి),శేఖర్,సర్పంచులు రఘునాథ రెడ్డి, అంచల రామచంద్ర, అమర నాథ రెడ్డి, ఎంపీటీసీ భద్రయ్య,బిసి సెల్ విజయ భాస్కర్, వసంత శ్రీనివాసులు రెడ్డి, భానుమూర్తి రెడ్డి,కొండారెడ్డి, లయన్ అశోక్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ, వాయల్పాటి ఆనంద రెడ్డి,డీలర్ శ్రీనివాసులు, రెడ్డి శేఖర్ రెడ్డి, రమణా రెడ్డి,విశ్వనాథ రెడ్డి,నాగిరెడ్డి,పర్వత,జన, రాజు పాల్గొన్నారు.

నేడు వైవియూ వ్యవస్థాపక కళాశాల ఉత్సవం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం 18వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం ఈ నెల 23వ తేదీ క్యాంపస్ లోని డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ భవన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి తెలిపారు. వైవీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ అధ్యక్షత వహించ నుండగా తిరుపతి ఎస్వీయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి శ్రీకాంత్ రెడ్డి, డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ బి.ఆంజనేయ ప్రసాద్ హాజరవుతు న్నారని తెలిపారు. న్యూఢిల్లీ ఎస్.ఆర్.ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ వై. సురేష్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వివరించారు. గౌరవ అతిథిగా వై వి యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వైపి వెంకట సుబ్బయ్య రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తిప్పన సుబ్బరాయుడు కుమారుడు తిప్పన సురేష్ నాయుడు-సంధ్యారాణి వివాహ మహోత్సవానికి రాజకీయ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారు ఇరు కుటుంబాలతో ముచ్చటించారు. అనంతరం కార్యకర్తల తో ముచ్చటించారు.

నేడు గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని బండకాడ ఈడిగిపల్లెలో వెలిసి ఉన్న శ్రీ గంగమ్మ ఆలయంలో తిరుణాల సందర్భంగా గంగమ్మ తల్లికి ఆలయ నిర్వాహకులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నేటి ఉదయము నుండి ప్రత్యేక పూజలు హోమాలు అర్చనల తో పాటు పుట్టమును తెచ్చి దేవునికి ప్రత్యేక నైవేద్యాలు రాత్రికి జాగార ఆసాదు వారి కథ. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు తో గంగమ్మ తల్లికి మొక్కుబడులు తీర్చుకుంటారు. చాందిని బంధ్లు కట్టి అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో తిరుణాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటారు అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రసాదాలను ఏర్పాటు చేస్తారు.